


## క్రీడలతో మానసిక ప్రశాంతత



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని..ప్రత్యేకించి విధి నిర్వహణలో సతమతమయ్యే ఉద్యోగులకు క్రీడలు ఒత్తిడిని దూరం చేస్తాయని పంచాయితీరాజ్ సూపరెండెంట్ ఇంజనీర్ వెంకటశివారెడ్డి పేర్కొన్నారు. ఈనెల ఇంజనీర్స్‌డే వున్న నేపథ్యంలో శనివారం నెల్లూరులోని ఏసిస్టేడియంలో పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘం-డిప్లమో ఇంజనీర్ల సంఘం సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు క్రీడాపోటీలు జరిగాయి. జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్‌శాఖకు సంబంధించిన ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇతర ఉద్యోగులు మొత్తం 250 మంది ఈ క్రీడాపోటీలలో పాల్గొన్నారు. క్రీడాపోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీరాజ్ ఎస్ఈ వెంకటశివారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో వుండే ఉద్యోగులకు క్రీడలు మానసకి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీరాజ్ ఇంజనీర్ల అసోసియేషన్ నాయకులైన బాబూరావు, మున్వర్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీర్స్‌డే పురస్కరించుకొని జిల్లాలో ఏటా పంచాయితీరాజ్ ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు, ఉద్యోగులు క్రికెట్, బాడ్మింటన్, షటిల్, చెస్. క్యారమ్స్ తదితర క్రీడలలో పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులరెడ్డి, పొదలకూరు సబ్‌డివిజన్ డిఇ దాసరి శ్రీనివాసులు, శ్రీధర్, రఫీ, శంకర్‌సింగ్, సుధాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

**మొదటిరోజు విజేతలు వీరే..** కాగా రెండు రోజులపాటు జరగనున్న క్రీడాపోటీలకు సంబంధించి మొదటిరోజైన శనివారం సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సంబంధించి పురుషుల విభాగంలో బాడ్మింటన్ పోటీలలో ఎస్‌కె.షోయల్, రన్నర్‌గా చిరంజీవి, డబుల్స్‌లో షోయబ్, సాయిరామ్, రన్నర్స్‌గా శ్రీకాంత్, అనిరుధ్ జట్లు గెలుపొందాయి. ఇక మహిళల విభాగంలో బాడ్మింటన్‌కు సంబంధించి సింగిల్స్‌లో సంధ్య, రన్నర్‌గా నాగవేణి, డబుల్స్‌లో విన్నర్‌గా సంధ్య, బిందు, రన్నర్స్‌గా కౌసల్య, నాగవేణిలు గెలుపొందారు. అదేవిధంగా పంచాయితీరాజ్ ఇంజనీర్స్ విభాగంలో 50 ఏళ్ళలోపు వారిలో బాడ్మింటన్‌లో సింగిల్స్‌లో విన్నర్‌గా అరుణ్‌కుమార్, రన్నర్‌గా మాణిక్‌రెడ్డిలు, డబుల్స్‌లో విన్నర్‌గా మాణిక్‌రెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, రన్నర్‌లుగా ఎండీనయీమ్, కిరణ్‌లు గెలుపొందారు. ఇక 50 సంవత్సరాలపైబడ్డ వారిలో సింగిల్స్‌లో విన్నర్‌గా రమేష్, రన్నర్స్‌గా పెంచలయ్య, డబుల్స్‌లో విన్నర్‌గా ఎస్డీమున్వర్, రమేష్, రన్నర్స్‌గా బాబూరావు, సుబ్రమణ్యంలు గెలుపొందారు.

## సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు వస్తున్నాయని. దేశవిదేశాల్లో సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు పేర్కొన్నారు. గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం-నెల్లూరుజిల్లా మరియు సింహపురి సేంద్రీయ వ్యవసాయదారుల సం ఘం-మత్స్యకార సంక్షేమసమితి ఆధ్వర్యంలో శనివారం నెల్లూరులోని విఆ ర్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన సేంద్రీయమేళా-2022 మరియు ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తుల ప్రద ర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మ కాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన అనేక సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం ఏర్పా టుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు వచ్చా యన్నారు. దేశవిదేశాలలో సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్న ఆయన అందుకు అనుగుణంగా రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయాలన్నారు. భారతదేశంలో 28 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సేంద్రీయ వ్యవసాయం విస్తరించివుందన్న ఎంపినూనెగింజలు, టీ,కాఫీ, సుగంధద్రవ్యాలు, మినుములు, తృణధాన్యాలు, సుగంధద్రవ్యాలు, వరి, పండ్లు తదితరాలు సేంద్రీయ వ్యవసాయం ద్వారా వస్తున్నాయ న్నారు. సేంద్రీ య వ్యవసాయానికి ఖర్చు తక్కువగా వుంటుందన్న ఆయన చౌకైన మరియు స్దానికంగా దొరికే ఉత్పా దకాలను వినియోగించి రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయవచ్చున్నారు. ఇక సేంద్రీయ వ్యవసాయంలో రసాయనిక ఎరువులు వాడని నేపథ్యంలో తద్వారా వచ్చే ఉత్పత్తులు పోషకవిలువలు కలిగినవిగా, రుచిక రమైనవిగా వుంటాయన్నారు. సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యానికి కూడా మంచివన్న బీదా మస్తాన్‌రావు ఈ నేపథ్యంలో రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు, వినియోగదారులు సేంద్రీయ ఉత్పత్తుల కొనుగోలు వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ఇటువంటి మేళాలు నిర్వహించడం, సేంద్రీయ ఉత్పత్తులతో కూడిన స్టాల్స్ ఏర్పాటుచేయడం శుభపరిణామంగా పేర్కొ న్న ఎంపీ జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాను కూడా రైతుబి డ్డనేనన్న ఆయన దగదర్తి మండలంలో తానూ సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నానన్నారు. కాగా ఈ సమావే శంలో మత్స్యకార సంక్షేమసమితి రాష్ట్ర సలహాదారులు విజయాదిత్య, భారతీయ కిసాన్ సంఘ్ ఆంధ్రరాష్ట్ర గౌరవాధ్యక్షులు గడగొట్టు రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు బి.రాఘవులు, గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.రామకృష్ణంరాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత-రైతునేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, రైతు సంఘ నాయకులు చిరసాని కోటిరెడ్డి, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం



**నెల్లూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త-హరనాధపురం** నేరాల నియంత్రణ, కేసుల పరిశోదన, ప్రజల ధనమాన, ప్రాణ రక్షణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ విజయారావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఉమేష్ చంద్ర సమావేశమందిరంలో నగర పరిధిలోని అపార్ట్‌మెంట్స్, వ్యాపార, వాణిజ్య సంస్దల ప్రతినిధులతో ఆయన సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మొత్తాన్ని నిఘానేత్రాల వలయంలోకి తీసుకొచ్చేందుకు అందరి సహకారం అవసరమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, ఆసుపత్రులు, వ్యాపార వాణిజ్యసంస్దలు, కాలనీ వాసులు, అపార్టుమెంట్ వాసులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో హత్య కేసులు, కిడ్నాప్ వంటి కేసులను సిసి కెమెరాల ద్వారా చేధించడం జరిగిందన్నారు. రాత్రి పూట కూడా పనిచేసే ఆధునిక సిసి కెమెరాలను అమర్చుకోవాలని సూచించిన ఎస్పీ తద్వారా నేరస్తులను వెంటనే గుర్తించవచ్చని వివరించారు. ముఖ్యంగా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సిసి టివి నిఘాను తీసుకురావలన్న లక్షంతో పనిచేస్తున్నామని, అందుకు ప్రజల సహకారం అవరసమన్నారు. రాబోవు రోజులో నిఘావ్యవస్దను మరింత పటిష్ట పరిచేందుకు అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయెగపడుతుందని పేర్కొన్నారు.

## జిల్లాలో పలువురు తహసీల్దార్ల బదిలీ

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త జిల్లాలో రెవెన్యూశాఖకు సంబంధించి ఆరుమంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం తహసీల్దార్ ఎన్.శ్రీనివాసులును కొండాపురం తహసీల్దార్‌గా, దగదర్తి తహసీల్దార్ ఎం.ప్రమీలను బుచ్చిరెడ్డిపాలెం తహసీల్దార్‌గా, అనంతసాగరం తహసీల్దార్ ఎస్ఎం.హమీద్‌ను తోటపల్లిగూడూరు తహసీల్దార్‌గా, తోటపల్లిగూడూరు తహసీల్దార్ పి.శ్యామలను కలెక్టరేట్‌లో తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఇక దుత్తలూరు తహసీల్దార్ ఎంవికె సుధాకర్‌ను దగదర్తి తహసీల్దార్‌గా, సెలవులో వున్న సోమ్లానాయక్‌ను కలువాయి తహసీల్దార్‌గా నియమించారు.

## అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం



**-18 శక్తిపీఠాల నుండి అభిషేకజలాలు, కుంకుమలతో అభిషేకాలు**
**-సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగినా చర్యలు**
**-శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి సమీక్ష**

**నెల్లూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త -హరనాధపురం** భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్స వాలను ఈఏడాది అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించిన అనంతరం ఉత్సవాలకు సంబందిం చిన విధివిధానాలను తెలియజేశారు. భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ తనదైనశౌలిలో హెచ్చ రికలు జారీ చేశారు. ప్రధానంగా తొమ్మిదిరోజుల పాటు తాను దగ్గరుండి సౌకర్యాలను పర్యవేక్షిస్తానని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈఏడాది ప్రత్యేకంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమ్మవారి అష్టాదశ శక్తిపీఠాల నుండి అభిషేక జలాలతోపాటు ఆయా శక్తిపీఠాల కుంకుమ తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకించి పూజలు నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే రోజుకు రెండు అలంకారాలను చొప్పున 18శక్తిపీఠాల నుండి చీరలు తెప్పించి తొమ్మిదిరోజులపాటు అలంకరించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందుకు 10మంది ఉబయకర్తలు సిద్ధమయ్యారని, మరో 8 మందికి అవకాశముందని చెప్పుకొచ్చారు. సాదారణ భక్తులు, దాతలే విఐపిలని పేర్కొన్న కోటంరెడ్డి వారికి ఎలాంటి అసౌకర్యం కలిగినా ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించిన ఆయన కార్పొరేషన్, విద్యుత్, పోలీసు తదితర శాఖల అదికారులు భక్తులకు అవసరమయిన త్రాగు నీరు, క్యూలైన్‌లు, ప్రసాదాల వినియోగంవంటి ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో వేదపండితుల ఆశీర్వచనాలు, తీర్ధప్రసాద వినియోగాల అనంతరం కోటంరెడ్డి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. నగరపాలక సంస్దకమీషనర్ హరిత, మేయర్ స్రవంతిజయ వర్ధన్, విజయాడైరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆలయ ఈవో వెండిదండి వెంకటేశ్వర్లు, చైర్మన్ రత్నం జయరాం, కమిటి సభ్యులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెన్నానదిలో చిక్కుకున్న నలుగురు పిల్లలు



**విడవలూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** విడవలూరు మండలం ముదివర్తి గ్రామం ఇసుకరేచ్ వద్ద పెన్నా నది దాటే క్రమంలో అనీల్,అభిలాష్ ,ప్రవీణ్,మునిబర్త్ అనే నలుగురు పిల్లలు నదిలో చిక్కుకొని పోయారు. పెన్నానది ఆవలివైపున ఉండే తమ బంధువుల ఇంటికి నదిలో వెళుతు ప్రవాహం మధ్యలో చిక్కుకున్నారు. ఈ విషయం కొమరికలో ఉన్న తమ బంధువులకు వారు ఇసుక గట్టుపైన నిలబడి పోన్ చేశారు. ఈ విషయం స్దానిక వైసిపి నాయకులకు సమాచారం ఇవ్వడంతో వారు అదే సమయంలో గడపగడపకు కార్యక్రమంలో ఉన్న శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలియజేయడంతో ఆయన వెంటనే స ్పందించి, స్దానిక తహసిల్దారుకి,సిఐ కోటేశ్వరరావుకి సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన నెల్లూరు నుండి మరబోట్లు తెప్పించి చిన్నారులను రక్షించారు. ఈ సంఘటనతో పిల్లల తల్లిదండ్రులు ,ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## వేదగిరిపై వేడుకగా గరుడసేవ




**నెల్లూరురూరల్, సెప్టెంబరు10 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పౌర్ణమి తిధిని పురస్కరించుకుని శనివారం మూలవిరాట్, ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన గరుడసేవ గిరిప్రదక్షణ ఉత్సవం వేడుకగా సాగింది. మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ ఉత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. సర్వాలంకార శోభిత శ్రీమహావిష్ణువుగా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు విరివిగా పాల్గొని తీర్ధప్రసాదాలు సేవించి తరించారు.

## నాడి పట్టని వైద్యులు... నీరసిస్తున్న రోగులు...



**- సమయపాలన పాటించని వైద్యులు**
**- అధికారులు వచ్చినా మారని తీరు**

**సైదాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతంలో రోగుల బారిన పడకుండా డబ్బులిచ్చి పట్టణాల్లో వైద్యం పొందలేక స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రోగం నయం చేసుకునేందుకు ఆసుపత్రికి రాగా అక్కడ వైద్యులు లేకపోవడంతో పరిస్థితి చూసి వైద్యం అందని ద్రాక్షలా మిగలడంతో పలువురు రోగులు అనారోగ్యంతో మంచాన పడుతున్నారు. సాక్షాత్తు జిల్లా వైద్యాధికారి వచ్చి పరిశీలించిన రెండు గంటలు గడవకముందే ఆరోగ్య కేంద్రం ఖాళీ అయిన సంఘటన సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొంది. మండలంలో ప్రధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైదాపురంఒకటి. అయితే ప్రజలకు వైద్యం అందించేందుకు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు, సిబ్బందిని వైద్య ఆరోగ్య శాఖ నియమించడం జరిగింది. కానీ వైద్యాధికారులు విధులకు డుమ్మా కొడుతూ వారికి నచ్చినప్పుడు వచ్చి వెళ్లిపోవడంతో ప్రజలకు సరైన వైద్యం అందడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్య ప్రజానీకానికి వైద్యం చేయకుండా హాజరు నమోదు చేసి మధ్యాహ్నానికి వైద్యాధికారులు ఇంటి బాట పడుతున్నారని గట్టిగా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఇక్కడ వైద్యులు రారు.. రోగులు బారు అనే నానుడి స్థానిక ప్రజానీకం నోట నిత్యం వినిపిస్తుంది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 21 పంచాయతీల ప్రజలు వివిధ రోగాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారు. అయితే వైద్యులు సరిగా అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది ద్వారా అరకొర వైద్యం చేయించుకుని వెనుదిరగడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ఇప్పటి వాతావరణ పరిస్థితుల్లో జిల్లాలో ఎక్కువగా డెంగ్యూ వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్యులు వారికి ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. సాక్షాత్తు జిల్లా వైద్యాధికారి వచ్చి ఆసుపత్రిని పరిశీలించిన రెండు గంటలు గడవక ముందే వైద్యాధికారులు ఇంటి బాట పట్టడంతో వారి నిర్లక్ష్య తీరు వ్యక్తమవుతుందని ప్రజలు వాపోతున్నారు. సమయపాలన పాటించకుండా రోగులకు అందుబాటులో లేని వైద్యాధికారులపై జిల్లా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.





## నెల్లూరుని క్రైమ్ క్యాపిటల్‌గా మార్చివేశారు



**పొదలకూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లాను క్రైమ్ క్యాపిటల్‌గా మార్చివేశారని వైసిపి పాలనపై మాజీ మంత్రి టిడిపి జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. మండలంలో శనివారం మహ్మదాపురం గ్రామం గిరిజన కాలనీలో బాదుడే-బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. గ్రామంలో ఇటీవల మరణించిన నల్లపరెడ్డి జయనేంద్రారెడ్డి కుటుంబ సభ్యులైన వెంకురెడ్డి విజయమ్మ ,కౌసల్య పిల్లల్ని పరామర్శించారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలు పంపీణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజనులు వైసిపి పాలనలో ఆమడదూరంలో ఉన్నారని, టిడిపి హయాంలో గిరిజనులకు అబివృద్ధి జరిగిందే కాని,వైసిపి పాలనలో శూన్యమని అన్నారు. త్రాగు నీరు కూడా సక్రమంగా లేక గిరిజనులు ఇబ్బంది పడుతున్నా ప్రజాప్రతినిదులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వైసిపి నాయకులు దుర్మార్గాలు చేయడానికి అలవాటు పడ్డారని ఆయన ఎద్దేవ చేశారు. వైసిపి పాలనలో పోలీసులు కోవర్టులుగా మారి రాక్షస పాలనకు సహాయం చేస్తున్నారని ఆయన ఆవేశపడ్డారు. ఈ కక్షసాధింపులు ఎన్నో రోజులు జరగవని వైసిపిని ప్రజలు తిరస్కరిస్తారని రాబోయే రోజులలో టిడిపి అధికారంలోకి వస్తుందని దుర్మార్గాలు అరచాకాలపై చర్యలు చేపడతామని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో మహ్మదాపురం టిడిపి నాయకులు సుధాకర్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి, రషీద్ అహ్మద్,రవి,శివారెడ్డి,జనార్దన్‌రెడ్డి మల్లికార్జుననాయుడు,పి ప్రభాకర్, వెన్నపూస రాజశేకర్‌రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## నెల్లూరు పెన్నాబ్యారేజ్‌కు జలకళ



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** పైతట్టు ప్రాంతాల నుండి నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో సోమశిల ప్రాజెక్ట్ నుండి 50 వేల క్యూసెక్కులకు పైగా పెన్నార్‌డెల్టాకు నీరు విడుదల చేస్తున్న కారణంగా నెల్లూరులోని పెన్నాబ్యారేజ్ జలకళతో దర్శనమిస్తోంది. బ్యారేజ్ నూతనంగా నిర్మించినది కావడం, దీనికితోడు బ్యారేజ్ జలకళతో దర్శనమిస్తుండడంతో సందర్శకుల తాకిడి అంతకంతకీ పెరుగుతోంది. నూతన బ్యారేజ్‌ను చూసేందుకు..నీటి ప్రవాహాన్ని చూసేందుకు వస్తున్న సందర్శకులు సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.





## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**సైదాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని లింగసముద్రం గ్రామంలో రాపూరు ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలపై వివరిస్తూ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లింగసముద్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాదర్బార్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజలందరికీ నెరవేర్చిన ప్రతి హామీని గుర్తు చేస్తూ నేరుగా ప్రజల గడప గడపకు కలవడం జరిగిందని తెలిపారు. ప్రజల వద్దకే పాలన అంటూ మండల కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లో సచివాలయాలకు శ్రీకారం చుట్టి మన ముందు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదని కొనియాడారు. నవరత్నాలు, వైఎస్ఆర్ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లింగసముద్రం సచివాలయం పరిధిలో 2276 మంది లబ్దిదారులకు రూ.5,36,26,542లు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే లింగసముద్రం సచివాలయ భవనానికి రూ.40 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ.21.8 లక్షలు, హెల్త్ సెంటర్ కొరకు రూ.17.5 లక్షలు, డిజిటల్ లైబ్రరీ భవనం కోసం రూ.16.5 లక్షలు, అలాగే రాగనరామాపురం గ్రామంలో డిజిటల్ లైబ్రరీ కోసం రూ.16.5 లక్షలు, తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో డిజిటల్ లైబ్రరీ కోసం రూ.16.5 లక్షలు, ఎస్వి కండ్రిగలో పిడిఆర్ గ్రేట్ పైప్ కల్వర్టు నిర్మాణం కోసం రూ.132.3 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సైదాపురం మండల పరిధిలో 99 భవనాల కోసం రూ. 21.75 కోట్లు, ఏఐఐబి నిధులతో 3 రహదారులకు రూ.3.44 కోట్లు, పిఎంజిఎస్‌వై-2 ద్వారా రహదారి నిర్మాణం కోసం రూ.5.99 కోట్లు, ఏఎంసీ నిధులతో 8 రహదారులకు రూ.6.17 కోట్లు, ఎంపీపీ భవనాల కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1.66 కోట్లు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.4.98 కోట్ల నిధులను గత మూడేళ్లలో కేటాయించామని తెలిపారు. కొత్తగా నిర్మించిన ప్రభుత్వ భవనాలు అక్టోబరు నెలాకరు లోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెంట్రల్ బ్యాంకు చైర్మన్ మెట్టకూరు ధనుంజయరెడ్డి, ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, వైసిపి మండల ఇన్‌చార్జ్ చెమిర్తి జనార్ధన్‌రాజు, జెడ్పిటిసి పోలయ్య, సొసైటీ అధ్యక్షుడు కరణం శ్రీనివాసులునాయుడు, గ్రామ సర్పంచు ప్రసాద్‌రాజు, మండల అధికారులు ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, తహసీల్దారు పి.కృష్ణ తదితర శాఖాధికారులు, వైసిపి యువజన నాయకులు యోగిరాజు, కార్తీక్‌రాజు, శేషయ్యనాయుడు, శ్రీనివాసులురాజు, ఈశ్వరరాజు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపిపియస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**నెల్లూరుటౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** ఏపిపియస్సీ ఎండోమెంట్ డిపార్టమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-3, గ్రూప్-4 రెవెన్యూ డిపార్ట్ మెంట్(జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్)రిక్రూట్మెంట్ మెయిన్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు బిసి స్టడీసర్కిల్ నెల్లూరు సంచాలకులు వై.వెంకటయ్య తెలిపారు. జిల్లాలోని అర్హులైన అభ్యర్ధుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వెనుబడిన తరగతు లు (బిసి). షెడ్యూల్ కులాలు(యస్‌సి), షెడ్యూల్ తెగలు(యస్‌టి)చెందిన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షలు రాసిన అభ్యర్ధులు దరకాస్తు చేసుకోవాలని, 60రోజుల పాటు ఉచిత శిక్షణ, స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రిలిమనరీ పరీక్షల యొక్క మార్కుల జాబిత ఆధా రంగా 60మంది అభ్యర్ధులను ఎంపిక చేయడం జరుగుతుంద న్నా రు. అర్హులైన అభ్యర్థులు బయోడేటాతోపాటు 10వ తరగతి మా ర్కులిస్టు, డిగ్రీ, కుల ధృవీకరణ పత్రం, ఆధాయ పత్రం, ప్రిలిమనరీ పరీక్షల హాల్ టికెట్టు జిరాక్స్, స్టాంపు అంటించిన సెల్ఫ్ ఎన్వలప్ కవర్ జత పరిచి ఈనెల 20తేది లోగా పొదలకూరు రోడ్డులోని బిసి స్టడీ సర్కిల్ కార్యాలయానికి పంపాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్లు 939038588, 9381554779కు సంప్రదించాలని కోరారు.



# క్రైమ్ రేటును తగ్గించేందుకే కావలిలో సిసి కెమెరాలు ఏర్పాటు

**కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** క్రైమ్ రేటును తగ్గించేందుకు కావలి పట్టణంలో అన్ని చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నదే జిల్లా ఎస్పీ విజయరావు లక్ష్యమని క్రైమ్ అడిషినల్ ఎస్పీ చౌడేశ్వరి తెలిపారు. కావలి గొట్టిపాటి కళ్యాణమండపంలో శనివారం పట్టణంలోని వ్యాపారస్తులు, ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఎస్పీ చౌడేశ్వరి మాట్లాడారు. కావలి పట్టణంలోని షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు, సినిమాహాళ్ళు, కార్యాలయాల్లో, బంగారు దుకాణాల్లో, జనసంచారం వున్న కూడళ్లలో విధిగా సిసి కెమెరాలు పెట్టాలన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు వల్ల ఎన్నో కేసులలో దొంగలను గుర్తించడం జరుగుతుందన్నారు. కొన్ని చోట్ల సిసి కెమెరాలు లేనందున కేసులు కూడా ఆలస్యమవుతున్నాయన్నారు. పది మంది పోలీసులతో ఒక సిసి కెమెరాసమానమన్నారు. వంద మంది ఎక్కడ అయితే వుంటారో అక్కడ విధిగా సిసి కెమెరా వుండాలన్నారు. అందరిలో విప్లవంలాగా కావలి పట్టణంలో 200 సిసి కెమెరాలు పెట్టాలన్నారు. ప్రతి ఇంటిలో కూడా సిసి కెమెరాలు వున్నట్లయితే దొంగతనాలు కూడా తగ్గుతాయన్నారు. కావలి పట్టణ పరిసరాలలో కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలు వున్న చోట, లేని చోట దొంగతనాలు జరిగిన తీరును తెలియజేశారు. సిసి కెమెరాలు లేనిచోట దొంగతనాలు చేయడం సులభం అవుతాయని తెలిపారు. దొంగలకు మనం అవకాశం కల్పించిన వారమవుతామన్నారు. కావున ప్రతి చోట విధిగా సిసి కెమెరాలు పెట్టి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీ కండే శ్రీనివాసులు, వన్‌టౌన్, టు టౌన్ సిఐలు శ్రీనివాసరావు గౌడ్, సుధాకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# జగన్ ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారు.

**విడవలూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** రాబోయే రోజులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. ఈమేరకుపార్లపల్లి గ్రామంలో 5 వ రోజు రెండో విడత గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే పార్లపల్లిలో పలు అభివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈమూడు సంవత్సరాలలో పార్లపల్లి గ్రామానికి 7 కోట్లా 58 లక్షలా 80 వేల 277 రూపాయాలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాడు-నేడు కింద గిరిజన సంగం కాలనీలో 12 లక్షల రూపాయాలతో ఎంపిపి స్కూల్ నిర్మాణం జరిగింది. 15 వ ఆర్ధిక సంఘం నిధుల కింద ఎస్‌సి కాలనీలో 3 లక్షల రూపాయాలతో ఎలిమి ంట్రీ స్కూల్ వద్ద శ్లాబ్ మరియు కాల్వర్ట్ నిర్మాణం చేయించినట్లు తెలిపారు. శ్రీరాంనగర్ కాలనీలో ఎంపిఎల్ఎడిఎస్ 5 లక్షల రూపాయాల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం మరియు 15 ఆర్థిక సంఘం నిధులతో సిమెంట్ నిర్మాణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, జడ్‌పిటిసి లక్ష్మయ్య, ఎంపిపి భవానమ్మ, తహసిల్దారు చంద్రశేఖర్, ఎంపిడిఒ సుబ్రమణ్యం, సిఐ కోటేశ్వరరావు, ఎస్ఐ బాస్కర్‌బాబు, మండపార్టీ కన్వీనర్ గోవర్దన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు నవీన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలింటర్ల పాల్గొన్నారు.



## పాడిరైతులకు సబ్సిడిపై పశుగ్రాస విత్తనాల సరఫరా



**ఇందుకూరుపేట సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఇందుకూరుపేట ప్రాంతీయ పశువైద్యశాల నందు సిహెచ్ఎఫ్ 3, జొన్న రకం పశుగ్రాస విత్తనాలు పంపిణి చేసినట్లు ఇందుకూరుపేట ప్రాంతీయ పశువైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణా తెలిపారు. 5 కేజిలు ధర 460 రూపాయాలు కాగా 345 సబ్సిడీ పోగా రైతు వాటాకింద 115 రూపాయాలు చొప్పున సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు ఇందుకూరుపేట మండలంలో వివిధ రైతు భరోసా కేంద్రాల ద్వారా వెయ్యి కేజిలు పశుగ్రాస విత్తనాలు 118 మంది రైతులకు పంపిణి చేయడం జరిగిందని ప్రాంతీయ పశువైద్యాధికారి తెలిపారు.

# డెంగ్యూ, మలేరియా వ్యాధులపై జాగ్రత్తలు వహించాలి

సైదాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా వ్యాధులపై జాగ్రత్తలు వహించాలని డిఎంఅండ్‌హెచ్‌వో మల్లి పెంచలయ్య తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడతూ ప్రతి నెల 9వ తేది లేదా 10వ తేదిన ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్ అభియాన్ (ఎస్ఎంఎస్) కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం వరకు 64 మందిది గర్భవతులకు ఈ పీహెచ్‌సీలో రక్తపరీక్షలు నిర్వహించడం జరిగిందని, వారిలో రక్తం తక్కువ ఉన్న వారిని గుర్తించి ఐరన్ మెడిసిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి కేసులు ఎక్కువవుతున్న నేపథ్యంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి నీరు నిల్వ లేకుండా, దోమలు కుట్టేందుకు అవకాశం ఇవ్వవద్దని తెలిపారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, జాగ్రత్తలు వహించాలన్నారు. జిల్లాలో సుమారు 60 డెంగ్యూ కేసులు నమోదవడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలన్నారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ఎవరూ చనిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యాధికారిణి శ్రావణి, సిబ్బంది ఉన్నారు.



## సిపియం కార్యాలయంలో ఆశా వర్కర్ల సమావేశం


**అల్లూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** అల్లూరు మండల సిపియం పార్టీ కార్యాలయంలో శనివారం ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆశా వర్కర్ల మండల నాయకురాలు సునీతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు కంచుపాటి విజయలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పనిభారం ఎక్కువగా వుందన్నారు. ప్రభుత్వం నిరంతరం సర్వేలతో ఆశాలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వయసురీత్యా ఆశాలు మానసిక ఆందోళనకు గురై అనారోగ్యపాలవుతున్నారని తెలిపారు. స్కీమ్ వర్కర్లకు సుప్రీం కోర్టుప్రకటించిన 26 వేల రూపాయల కనీస వేతనాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేది జరిగే స్కీమ్ వర్కర్ల కలెక్టరేట్ ధర్నాలో అందరూ పాల్గొనాలని కోరారు. 2022 మే నుండి జులై లోపు నలుగురు ఆశా వర్కర్లు మరణించారని వారి కుటుంబాలకు ఆర్థికంగా, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డియంఅండ్‌హెచ్‌వోకు వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో సిపియం నాయకులు టి.భాస్కర్, ఎస్.కె.రషీద్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12 వరకు విఆర్‌సి గ్రౌండ్స్‌లో నెల్లూరు సేంద్రీయ మేళా-2022

నెల్లూరు టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: సింహపురి సేంద్రీయ వ్యవసాయదారుల సంఘం, మత్స్యకార సంక్షేమ సమితి సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు సేంద్రీయ మేళా-2022ను ఈ నెల 12వ తేది సోమవారం వరకు స్థానిక విఆర్‌సి గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు సింహపురి సేంద్రీయ వ్యవసాయదారుల సంఘం, మత్స్యకార సంక్షేమ సమితి ప్రతినిధులు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్ నందు వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింహపురి సేంద్రీయ వ్యవసాయదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోలిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, సముద్రపు ఉప ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలకు సంబంధించిన నెల్లూరు సేంద్రీయ మేళా-2022ను సింహపురి ప్రజలు ఆదరించాల్సిందిగా పిలుపునిచ్చారు. సేంద్రీయ మేళా-2022ను సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి పోలరాజు పాల్గొన్నారు.



## లింగం లక్ష్మీనారాయణకు నివాళులర్పించిన మాలేపాటి



**కావలి రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** కావలి ముసునూరు తెలుగుదేశం పార్టీ నాయకులు లింగం మాల్యాద్రి తండ్రి లింగం లక్ష్మినారాయణ గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం లక్ష్మినారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అండగా వుంటానని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు కుందుర్తి కిరణ్‌కుమార్, దావులూరి దేవకుమార్, కావేటి శివకోటయ్య, మంచాల ప్రసాద్, సింగమనేని హరిబాబు, స్థానిక నాయకులు శీను, సాంబయ్య, ప్రభాకర్, శ్రీరాములు, శెట్టిపల్లి శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వింజమూరు బి.సి కాలనీలో దేశం పార్టీ సభ్యత్వ సమోదు



**వింజమూరు, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** వింజమూరు పంచయతా పరిధిలోని బి.సి కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్త సమోదు చేపట్టారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు ఉదయగిరి మార్కెటింగ్ కమిటి చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ కన్వీన్ ఓడా నర్సారెడ్డి, స్తానిక తెలుగుదేశం నాయకులు నీలం తిరుమల్లు ఆద్వర్యంలో ఉద్యమ తరహాలో టి.డి.పి నమోదు కార్యక్రమం చేపట్టారు. వింజమూరు పట్టనంలో అతిపెద్ద కాలనీ బి.సి కాలనీ కావడంతో ఈప్రాంతంలో అన్ని రకాల సహాజిక వర్గాల ప్రజలు నివసిస్తుండడంతో ఈప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి ఇంటికి వెళుతూ తెలుగుదేశం హయాంలో జిరిగిన సంక్షేమ, అభివృద్ధి వివరిస్తూ పార్టీ సభ్యత్వాలు తీసుకోవడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈసందర్భంగా దేశం నేతలు మాట్లాడుతూ టి.డి.పి జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకుటి.డి.పి శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపి కార్యకర్తలకు అండగా వుండేందుకు పార్టీ అండగా వుంటుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ప్రజల పురోభివృద్ధి సాద్యపడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తరిగి తెలుగుదేశం పార్టీ జండా ఎగురడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సొసైటి మాజీ చైర్మన్ గొంగటి రఘునాద్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఎస్.సి సెల్ కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు, ఉదయగిరి మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ గురుజాల వాసునాయుడు మండల యూత్ నాయకుడు కొండపల్లి వెంకటేశ్వర్ల చౌదరి బి.సి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు అరికట్టేందుకు సహకరించండి



**ఉదయగిరి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** నేరాలు అరికట్టేందుకు సహకరించాలని ఉదయగిరి మండల పరిధిలోని గ్రామ సర్పంచ్‌లు,మహిళా పోలీసులు పంచాయితీ కార్యదర్శిలు ప్రజాప్రతినిధులతో ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వి గిరిబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడ కూడా దొంగతనాలు ,మోసాలు జరగకుండా ముందస్తు చర్యలుగా గ్రామాలలోని ప్రధాన కూడళ్ళలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సిసి ఫుటేజ్ ద్వారా ఎన్నో కేసులను చేధించామని ఆయన తెలిపారు.ఇందుకు ప్రజల సహకారం కూడా తీసుకొని నేరాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎస్‌ఐ జి అంకమ్మ, ఎస్‌ఐ లతీఫ్‌న్నీసా, కానిస్టేబుల్స్,సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన



**ఉదయగిరి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా ఉదయగిరి మంగలిగట్ట అంగన్‌వాడీ కేంద్రంలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతు గర్భవతులు బాలింతులు సకాలంలో పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాదుల పట్లజాగ్రత్తలు పాటించాలని అన్నారు. అనంతరం గృహసందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎఎన్‌ఎం నూర్‌జాహాన్, అంగన్‌వాడీ కార్యకర్తలు చాంద్‌బేగం ,జబీన్, సుజాత,సంజీవరాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రోడ్డుకు మరమ్మతులు



**బిట్రగుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీలోని బజారు సెంటర్ నుండి బేతనీయపేటకు వెళ్లే రోడ్డు గుంతలమయంగా వుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల గడపగడపలో పర్యటించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రజలు తెలియజేశారు. దీనిపై ఆయన స్పందించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా తాత్కాలికంగా గ్రావెల్‌తో చదును చేయమని ఆదేశించడంతో బోగోలు ఎంపిపి మేకల సుజాత,మండల వైసిపి యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం రోడ్డును చదును చేసే కార్యక్రమం నిర్వహించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే బోగోలు మసీదు సెంటర్‌కు వెళ్లే మార్గంలో ప్రభుత్వ వైన్ షాపు వుండటం వల్ల ఆ ప్రాంతంలో మద్యంప్రియులు మద్యం సేవించి వీరంగం సృష్టిస్తున్నారని ఆ ప్రాంతానికి చెందిన ముస్లింలు, ఇతర వర్గాల వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రైవేట్ వ్యక్తులు ప్రస్తుతం ప్రభుత్వం వారు ఇదే ప్రాంతంలో కొనసాగిస్తున్నారని చాలా సార్లు తాము విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి జనవాసాల మధ్య వున్న మద్యం దుకాణాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. దీంతో ఎక్సైజ్ అధికారులు శనివారం మద్యం దుకాణాన్ని వేరే ప్రాంతానికి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రధమ ఫలముల పండుగ



**కావలి రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** కావలి ఎబియం కాంపౌండ్‌లోని జోలూయిస్ మెమో రియల్ సెంట్రల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సంఘ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రెవ.జి.డి.డి.దివాకర్ సలహా మేరకు ప్రధమ ఫలముల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల తినుబండార ఆహార పదార్ధాలతో సంఘ సభ్యులు 25 స్టాల్స్ ఏర్పాటు చేశారు. సంఘ కుటుంబ సభ్యులు పాల్గొని ఆహార పదార్ధాలు కొనుగోలు చేసి ప్రోత్సహించారు. అనంతరం ఆరాధన, ఆటల పోటీలు, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టిబిసి జనరల్ సెక్రటరీ రెవ.వై.యం.ఫ్రాంక్లిన్, అసోసియేట్ జనరల్ సెక్రటరీ కె.సన్ని విలాస్, పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ గుండెమడుగుల జడ్సన్ మ్యాత్యు, బిబిఎస్ కన్వీనర్ జి.మార్తం ఏంజల్స్, రెవ.ఎన్.ఎస్.సాల్మన్, రెవ.కె.మూర్తి బాబు, పాస్టర్లు పి.ఎస్.డేవిడ్‌సన్, ఎ.ప్రభుదాస్, జి.సువర్ణరాజు, ట్రజరర్, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుడి నిమర్జనం



**కందుకూరు,సెప్టెంబర్10,ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలో వినాయకుడి నిమజ్జనం శనివారం ఘనంగా నిర్వహించారు.వివిధ చోట్ల ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర ప్రతిమలను సముద్రంలో నిమర్జనం చేయడానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.శనివారం తూర్పు కమ్మ పాలెంలోని బంగారమ్మ గుడివద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ దివి శివరాం ఆయన సతీమణి సౌభాగ్య పూజలు చేసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.పూజల అనంతరం విఘ్నేశ్వర నిమర్జన కార్యక్రమం జరిగింది.అక్కడ వినాయకుడికి లడ్డు ప్రసాదంగా ఏర్పాటు చేశారు.ఆ లడ్డును 11,500లకు శ్రీనివాసరావు అనే భక్తుడువేలంపాటలో పాడి ప్రసాదం లడ్డును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దివి శివరాం,సౌభాగ్యతో పాటు కాకుమాని ఆంజనేయులు, రావి జాలయ్య,ఉన్నం కృష్ణ,అమరా రామలింగయ్య,దివి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, తానికొండ హరి,దివి భాస్కర్‌రావు,శంకర్,దివి కొండయ్య,టి.శ్రీనివాసరావు,ఎన్.వేణు,ఏ.వేణు,డాక్టర్ వెంకయ్యనాయుడు, డి.శ్రీనివాసరావు,పలువురు మహిళలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

## కంజూమర్ రైట్స్ ప్రొటక్షన్‌ఫోరం కార్యాలయం ప్రారంభం




**వింజమూరు,సెప్టంబర్10,ప్రభాతవార్తః** వింజమూరులో శనివారం ఆంధ్రప్రదేశ్ కంజూమర్‌రైట్స్ ప్రొటక్షన్ ఫోరం కార్యాలయాన్ని ఎ.పి.సి.ఆర్.పి.ఎఫ్ రాష్ట్ర అద్యక్షులలు తిపిపాలు చేతులమీదుగా ప్రారంభించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కలిగిరి సి.ఐ సాంబశివరావు,వింజమూరు ఎస్.ఐ జంపాని కుమార్‌కలిగిరి ఎస్.ఐ సూర్యప్రకాష్‌రెడ్డి,ఎం.పి.డి.ఒ స్వరూపారాణిలు విచ్చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కంజూమర్‌రైట్స్ ప్రొటక్షన్‌ద్వారా జరిగే కార్యక్రమాలు అభినందనీయమన్నారు.సమస్యల పరిష్కారం కోసం ఈసంస్త మరింత ఉన్నతంగా పనిచేయాలన్నారు.ఎక్కడైతే వినియోగదారులు అణగద్రొక్క బడతారో,దగాపడుతున్నారో,పీడింపబడుతున్నారో వారికి అండగావుంటూ సమస్యలను పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు అనంతరం రాష్ట్ర అద్యక్షులు కదారి తిరిపాలు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను కాపాడుతూ వారికోసం అనేక విదాలుగా కృషిచేస్తామన్నారు.కార్యక్రమంలో తహసిల్‌దార్ చొప్పా.రవాంద్రబాబు,పంచాయతీ కార్యదర్శి శీనయ్య,ఉదయగిరి నియోజకవర్గ కంజూమర్‌రైట్స్ ఫోరం అద్యక్షులు కదిరి రంగారావు లీగల్ అడ్వైజర్ పాపన బసిరెడ్డి,రాష్ట్ర వర్కింగ్ అండ్ స్టీరింగ్ మానిటరింగ్ అధ్యక్షులు వెలుగోటి మధు,మండల వర్కింగ్ ప్రసిడెంట్ కరుకుంట్ల.శ్రీనివాసులు,మండల కమిటి అధ్యక్షులు కమతం శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు లక్కి రమణారెడ్డి,ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** సంక్షేమ వసతి గృహాల్లో విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ బాలబాలికల వసతి గృహాల సముదాయాల్లో రెండవ శనివారం సందర్భంగా విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన దృష్ట్యా సంక్షేమాధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైన వారికి నీటిని కాచి ఇవ్వాలన్నారు. ప్రధానంగా భోజనం చేసే ముందు , చేసిన తర్వాత మలమూత్ర విసర్జన సమయంలో , తర్వాత కూడా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు వెంకట్రావు, పద్మ, సునీత, సుప్రజమేరీ, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## సర్కిల్ పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు



**కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు కోవూరు పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లోని సీఐ, ఎస్సైలతో పాటు హెడ్ కానిస్టేబుల్, పోలీసులకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికీ ఈసీజీ , బీపీ, షుగర్, బ్లడ్ టెస్ట్ తదితర పరీక్షలను వైద్యుల పర్యవేక్షణలో నిర్వహిం చడం జరిగిందన్నారు. ఇందువలన ఏమైనా ఇబ్బం దులు ఉంటే సులువుగా తెలుసుకునేందుకు వీలు పడుతుందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విధమైన పరీక్షలను నిత్యం విధుల పట్ల శ్రమించే పోలీసులు చేసుకోవడం పట్ల వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై వెంకటేశ్వరరావు, కొవలూరు ఎస్సై సుబ్బారావు, వైద్యులు డాక్టర్ యూసఫ్, తదితరులు ఉన్నారు.

## నూకసానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మండల టీడీపీ శ్రేణులు




**లింగసముద్రం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పారీ అధ్యక్షులు నూకసాని బాలాజీకి లింగసముద్రం మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జోడి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వరుల చిట్టిబోయిన సుధాకర్, కిలారి మాలకొండయ్యలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. లింగసముద్రం మండల తదితర గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు నూకసాని బాలాజీ జన్మదిన వేడుకకు హాజరయ్యారు.

## పందుల బెడద నివారించండి

**బిట్రగుంట,సెప్టంబర్10,ప్రభాతవార్తః** బోగోలు మండలం బోగోలు, విశ్వనాదరావుపేట మేజర్ పంచాయతీలలో పందుల బెడద తీవ్రంగా వుంది. పలుమార్లు పంచా యతీ పాలకులు అదికారుల దృష్టికి తీసుకుపోయినా మరలా పరిస్తితి ఎదాప్ర కారంగా తయారైంది. ముఖ్యంగా విశ్వనాదరా వుపేట పంచయతీలో రైల్వే పరిసరాలన్నీ అపరిశు భ్రంగా వుండడంతో పందులకు నివాసగృ హాలుగా

**డాక్యుమెంట్ పోయినది**

నా క్లయింటు బొద్దు గోపాలకృష్ణారెడ్డి తండ్రి మాలకొండారెడ్డి ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటు యొక్క లింకు డాక్యుమెంట్ నెం.1251/ 1998, బుచ్చిరెడ్డిపాళెం, బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినది. ఎవరికైనా ఈ డాక్యుమెంట్ దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

బొద్దు గోపాలకృష్ణా రెడ్డి
సెల్ నెం.99129 49886

సం/- ఐ.నరసింహారావు B.A., B.L
అడ్వకేట్ & నోటరీ
సెల్ నెం. 70131 84275



తయారైనాయి.దేవాలయాలు వంటి ప్రార్దనా స్తలాలమద్య వీటి సంచారం ఎక్కవగా వుండడంవల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు.తక్షణమే వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూకసానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మండల టీడీపీ శ్రేణులు

**లింగసముద్రం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పారీ అధ్యక్షులు నూకసాని బాలాజీకి లింగసముద్రం మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జోడి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వరుల చిట్టిబోయిన సుధాకర్, కిలారి మాలకొండయ్యలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. లింగసముద్రం మండల తదితర గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు నూకసాని బాలాజీ జన్మదిన వేడుకకు హాజరయ్యారు.

## రత్నంది మూమ్మటికీ హత్యే -న్యాయవాది గుంజి దయాకర్



**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** చిత్తూరుజిల్లా పెనుమూరు మండలం రామకృష్ణాపురం రాజావారి ఇల్లు గ్రామానికి చెందన వడ్డెర వృత్తిదారుడు పసుపులేటి రత్నం మృతి విచారణ జరిపించాలని అతనిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్,న్యాయవాది గుంజి దయాకర్ పేర్కొన్నారు.1975 నుంచి పసుపులేటి రత్నకు సర్వే నెంబర్ 918-4లో ఎ2.52 సెంట్లు భూమిని ప్రభుత్వ ం పట్టా ఇచ్చిందన్నారు.ఆభూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న రత్నంను ప్రభుత్వం మానసికంగా వేదించడం వల్ల చనిపోయాడన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెరలను నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు.వడ్డెరలపై జరుగుతున్న దాడులను వెంటనే ప్రభ్వుతం నిరోదించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## నేడు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న కిలారి తిరుపతినాయుడు కళ్యాణ మండపంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కనకట్ల రఘురాం ముదిరాజ్ తెలిపారు.సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ఈసమావేశానికి పెద్ద ఎత్తున సభ్యులు తప్పక హాజరై విజవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## టిడిపి నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే సహించేది లేదు

## హెచ్చరికలు చేసిన వైసిపి నేతలు



**కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే సహించేది లేదని వైసిపి నాయకులు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఇక సహించబోమన్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి మన్నవ రవిచంద్ర, ఎయంసి మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. దళిత సోదరుడు దుగ్గిరాల కరుణాకర్ కుటుంబానికి అన్యాయం జరగదన్నారు. చేపలు నావని కానీ, చెరువులు నావని కానీ వైసిపి నేత కేతిరెడ్డి జగదీశ్వరరరెడ్డి మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. జగదీశ్వరరెడ్డిని తప్పుపట్టాల్సిన అవసరం లేదన్నారు. చనిపోయిన కరుణాకర్, ఆయన కుటుంబ సభ్యులు మాకు చెరువులో నీళ్లు ఎత్తలేదని అన్నారన్నారు. గ్రామ ప్రజల కోసం, రైతుల కోసం చెరువులో నీళ్లు ఎత్తలేదన్నారు. చనిపోయిన కరుణాకర్ రాసిన సూసైడ్ నోట్ ఫేకా లేదా ఒరిజినల్లా అనేది నిర్ధారణ కాలేదన్నారు. ఎమ్మెల్యే రాజకీయాన్ని, అధికారాన్ని ఉపయోగించి వుంటే కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి జైలుకు వెళ్లేవాడు కాదన్నారు. మన్నవ రవిచంద్రను టిడిపి అధికారంలో వున్నప్పుడు అసలు పట్టించుకోలేదన్నారు. మలిశెట్టి వెంకటేశ్వర్లు గతంలో క్లీనర్‌గా పనిచేశాడని ఇప్పుడు బ్రోకర్‌గా పనిచేస్తున్నాడని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, మా నాయకుల్ని విమర్శించేది వీళ్లా అని ప్రశ్నించారు. కమ్మ సామాజిక వర్గం టిడిపిలో వుండాలని ఏ విధంగా అంటారన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్‌ని పదవీచుత్యుల్ని చేసి ఆయన మీద చెప్పులు విసిరి ఆయన మరణానికి కారణమైన టిడిపి వద్దకు కమ్మ వాళ్లు రావాలా అన్నారు. వైసిపి పార్టీలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. టిడిపి పార్టీలో ఏ సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మా శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని సిగ్గులేదా అని అనడం మంచి పద్దతి కాదన్నారు. వైసిపి నాయకులు చేతులకు గాజులు తొడుక్కొని లేరని తాట తీస్తారని హెచ్చరించారు. టిడిపి నాయకుల జాతకాలు అన్ని మాకు తెలుసునని ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు యం.యస్.రాజు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే నీ చిట్టా విప్పుతామని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పరుసు మాల్యాద్రి, పెనుమల్లి అశోక్, షేక్ నాయబ్‌రసూల్, తదితర వైసిపి నాయకులు పాల్గొని మాట్లాడారు.

## జెండాలు ఎగురవేశారు- భద్రత మరిచారు



**కలువాయి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వాతంత్ర అమృతోత్సవాలలో భాగంగా ఆగష్టు 13 నుండి 15 వరకుహర్‌గుర్ తిరంగా పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి ఇంటి పై మూడు రోజుల పాట వాడవాడలా త్రివరణ పతాకాలు రెపరెపలాడాయి. ఉత్సవాలు ముగిసిన తరువాత జాతీయ పతాకాన్ని సరైన పద్దతిలో భద్ర పరిచే విషయంలో మాత్రం ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం జెండా నిబంధనలో సడలింపు ఇవ్వడంతో ఇల్లు దుకాణాలతోపాటు పలు ప్రాంతాలలో ఎక్కడంటే అక్కడ జాతీయ పతాకం ఎగురవేశారు. కొన్ని చోట్ల అయితే ఎండకు ఎండుతు,వానకు తడుస్తు ఉన్నప్పటికి ఎవ్వరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జాతీయ జెండా ఎగురవేయడంలో ఉన్న ఉదాసీనత భద్ర పరచే విషయంలో కూడా ముందస్తు ఆలోచన ఉంటే బాగుండంటు ప్రజలు ఆవేదన చెందుతున్నారు.మండలలోని గ్రామ పంచాయితీల అధికారులు, జెండాలు భద్రపరిచే విధానంపై ప్రజలకు ప్రచారం చేయాలని పలువురు వాపోతున్నారు. బాగున్న జాతీయ జెండాలను తిరిగి స్వీకరించే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు.

## కెఎస్‌ఆర్ ఫౌండేషన్ చేయూత

**అల్లూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధిలోని రాయపేట గ్రామంలో కాకి కాంతమ్మ (61) మరణించగా ఆమె అంత్యక్రియలకు కెఎస్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కందల రాజారెడ్డి సహకారంతో మృతురాలి కుటుంబ సభ్యులకు 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ సభ్యులు జోసఫ్ అందజేశారు.

## సంగం బ్యారేజ్ డెబ్బై శాతం టిడిపి హయాంలోనే జరిగింది



**బుచ్చి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** సంగం బ్యారేజి డెబ్బై శాతం టిడిపి హయాంలోనే జరిగిందని మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాళెం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు 2006లో నేను శాసనసభ్యుడుగా ఉన్న సమయంలో సహచర శాసనసభ్యులు,మంత్రులతో కలిసి సంగం బ్యారేజి నిర్మాణం మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. అనేక అవాంతరాలతో సంగం బ్యారేజి నిర్మాణం 16 సంవత్సరాలు సాగిందని చెప్పారు.తెలుగుదేశం హయాంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో2015 నుండి పొంగూరు నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో అనేక పర్యాయాలు సంగం బ్యారేజిని పరిశీలించి బ్యారేజి నిర్మాణం ముమ్మరం చేశారని అన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అసంపూర్తి బ్యారేజిలను హడావుడిగా పూర్తి చేసి అంతామేమే చేసేమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సంగం బ్యారేజి మంజూరు విషయంలో శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాత్ర ఏమిలేదని అన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో నెల్లూరు,సంగం బ్యారేజిలు 5 శాతం కూడా పూర్తి చేయలేదని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఒక్క బా ్యరేజి కూడా నిర్మాణం చేయలేదని అన్నారు.సంగం బ్యారేజికి మేకపాటి గౌతంరెడ్డి పేరు పెట్టడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. ఆయన వివాదరహితుడు అని ప్రశంసించారు.కాని సంగం బ్యారేజి నిర్మాణం విషయంలో ఆయన కృషి ఏమిలేదని చెప్పారు. ముఖ్యమంత్రి హడావుడిగా సంగం ,నెల్లూరు బ్యారేజిలు ఎందుకు ప్రారంభించారో అర్ధం కావడం లేదని అన్నారు. సంగం,నెల్లూరు బ్యారేజిలు ఇంకా అసంపూర్తి పనులు చాలా వున్నాయని స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులను అన్ని విధాలా మోసం చేశారని ఆయన విమర్శించారు.మలిదేవి ఆదునీకరణ మంజూరు చేయించింది కూడా తెలుగుదేశం హయాంలోనేనని అన్నారు. రైతుల్ని దగా చేస్తున్న వైసిపి ప్రభుత్వం పతనం కావడం తథ్యమని అన్నారు.

**మినిమహానాడు తాత్కాలికంగా వాయిదా** కొడవలూరు మండలం రేగడచెలిక ప్రాంతంలో ఈనెల 14 వ తేది జరగాల్సి న మిని మహానాడు వాతావరణం అనుకూలించనందువల్ల తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. వాతవరణం పరిస్థితిలు చూసుకొని త్వరలోనే తేది ప్రకటిస్తారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లా రైతు సంఘం అద్యక్షలు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,జిల్లా బిసి సంఘం కార్యదర్శి బత్తల హరికృష్ణా,వింజం రామానాయుడు, కావలి వెంకటేశ్వర్లు,తాళ్ల నరసింహస్వామి,దుగ్గిశెట్టి హరినాద్,మైనార్టీ నాయకులు షబ్బీర్,జొన్నవాడ సర్పంచ్ పెంచలయ ్య,బండ్ల కొండయ్య, మహేష్‌నాయుడు,ఇమ్మడిశెట్టి గోవిందయ్య,దశరద్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సహకరించాలి



**మర్రిపాడు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** మర్రిపాడు మండలంలో నేరాలు నియంత్రణకు సహకరించాలని ఎస్ఐ ఎం. రాజేష్ కోరారు. మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌లో నేరాల నియంత్రణలో పోలీసులకు ప్రజాప్రతినిదులు బాగస్వామ్యంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతు మర్రిపాడు మండలంలో నెల్లూరు-ముంబాయి ప్రధాన రహదారి ,చుంచులూరు -ఏర్పేడు వయా తిరుపతి జాతీయ రహదారి,దుత్తలూరు,పెద్ద పోలుగుంట వయా బద్వేల్ రహదారి మార్గాలు ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ప్రమాదాలు అరికట్టడానికి సిసి కెమెరాలు ఆవశ్యకత ఉందని అన్నారు.అలాగే గ్రామాలలోని ప్రాధన కూడళ్ల ,దేవాలయాల ప్రాంగణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సి వుందని అన్నారు. జిల్లా ఎస్‌పి విజయారావు ఆదేశాల మేరకు ఈ అవగాహన సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఆర్థిక స్థితిమంతులుగా ఉన్నవారు ముందుకు వచ్చి ఆయా ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు. మండలంలోని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న బిసి హాస్టల్ విద్యార్థులు



**సంగం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** బిసి హాస్టల్ ్స లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఎబిసి డబ్ల్యూ శ్రీదేవి తెలిపారు. మండలంలోని అన్నారెడ్డిపాళెం బిసి హాస్టల్‌లో తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న సందర్బంగా ఆమె మాట్లాడుతు అన్నారెడ్డిపాలెం హాస్టల్లో విద్యార్థులు బాగా చదువుతారని వారిని అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసిందని, మెను కూడా అద్భుతంగా ఉందని అన్నారు.తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లలు ఏలా చదువుతున్నారు.వారు హాస్టల్‌లో ఏలా ఉన్నారు అన్న విషయాన్ని పరిశీలించాలని వారిని ఉన్నత చదువులు చదివించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వార్డన్ శివకుమార్ ,లెక్కల మాష్టార్ శివకోటయ్య, విద్యాకమీటి ఛైర్మన్ ఏడుకొండలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిజియోథెరపితో త్వరగా కోలుకుంటున్న రోగులు




**నెల్లూరురూరల్, సెప్టెంబరు10 ప్రభాతవార్త** ఫిజియోథెరపి చికిత్సతో రోగులు త్వరగా కోలుకుంటున్నారని మెడికవర్ హాస్పటల్ సెంటర్‌హెడ్ డాక్టర్ గణేష్ తెలిపారు. నగరంలోని మెడికవర్ హాస్పటల్‌లో గత మూడు రోజులుగా ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా రోగులు, సిబ్బందికి అవగాహనా సదస్సులు, శిక్షణా తరగతులు నిర్వహించిన సందర్భంగా శనివారం జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైద్యసేవల్లో ఫిజియోథెరపి ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. కొన్ని ఆరోగ్య సమస్యలకు మందులతో సమానంగా ఈవైద్యం పనిచేస్తోందన్నారు. తమ హాస్పటల్‌లో అనుభవజ్ఞులయిన వైద్యబృందం అందుబాటులో ఉన్నందున అత్యున్నత విధానాల ద్వారా వ్యాధులు నయమవుతున్నాయని వివరించారు. సంబంధిత వైద్యులు డాక్టర్ మహేష్ మాట్లాడుతూ, కొన్ని వ్యాధులకు వైద్యుల సూచనల మేరకు ఇంటి వద్దనే సహాయకులు చిఇకిత్స చేయవచ్చని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని సూచించారు. ఆర్థో, నరాల సమస్యలతో పాటూ మోకాళ్ళ నొప్పులతో బాధపడేవారు ఈవిధానంలో సాధారణ స్థాయికి కోలుకోవచ్చని పేర్కొన్నారు. కేక్ కట్ చేసి వైద్యబృందాన్ని డాక్టర్ గణేష్ అభినందించారు. ఈకార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్, ఆపరేషన్ హెడ్ డాక్టర్ జగదీష్, నర్సింగ్ మేనేజర్ శైలజ, వైద్యులు శివప్రసాద్, మోసిన్‌ఖాన్, ఉదయభాస్కర్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరుకు నేడు కేంద్రమంత్రి రాక

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** కేంద్ర సమాచార, మత్స్య, పశుసంవర్ధకశాఖామంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ ఆదివారం నెల్లూరుకు రానున్నారు. చెన్నై నుండి ఉదయం 10.30 గంటలకు నెల్లూరు చేరుకొనే ఆయన వీఆర్‌కాలేజ్ గ్రౌండ్స్‌లో మత్స్యకార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. తిరిగి 11.30 గంటలక బయల్దేరి చెన్నై వెళ్తారు.

## సీసీ కెమెరాల ప్రాధాన్యతపై సమావేశం



**కందుకూరు, సెప్టెంబర్10, ప్రభాతవార్త** సీసీ కెమెరాల ఏర్పాటుపై కందుకూరు పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.శనివారం కళ్యాణ మండపం లో వ్యాపారస్తులు,అపార్ట్‌మెంట్ యజమానులతో సమావేశం జరిపారు.ఈ సందర్భంగా కెమెరాలను ఏర్పాటుచేయాలని అందుకు పోలీసుల సహకారం ఉంటుందని చెప్పారు.దీనివల్ల దొంగతనాలు అరికట్టవచ్చునని వెల్లడించారు.అపార్ట్‌మెంట్‌లో చోరీలు,వ్యాపార నివాసాలలో జరిగే క్రైమ్‌ను నిరోదించవచ్చునని డిఎస్పీ శ్రీనివాసరావు వివరించారు.ప్రభుత్వ పరంగా పట్టణంలో పలుచోట్ల కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు.అయితే వ్యాపార లావాదేవీలు జరిగే ప్రదేశాలు,నివాస ప్రాంతాలు,బా ్యంక్‌లు,అధికార కార్యాలయాల వద్ద ఈ పాటికే కెమెరాలుఏర్పాటు చేసి భద్రత కల్పించామన్నారు.ప్రజలు కూడా తమవంతుగా ఎవరికి వారు ఆయా ప్రాంతాలలో కెమెరా లు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు,పట్టణ ఎస్సై కిషోర్ బాబు,పలువురు పోలీసులు,వ్యాపారులు,యజమానులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు.ఆత్మహత్యలు చేసుకోవద్దని వారు విజ్ఞప్తి చేశారు.ఆత్మధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు.

## నేరరహిత సమాజమే ప్రతి పౌరుని బాధ్యత



**కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** నేర రహితంగా సమాజం తయారు కావాలన్న ఆలోచనతో ప్రతి పౌరుడు దానిని ఒక బాధ్యతగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రజలకు పలు విషయాలపై అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు యూనిఫారం లని పోలీస్ అని సమాజంలో జరిగే పలు విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని పోలీస్ శాఖకు తమవంతుగా సహకరించాలన్నారు. నిందితులను త్వరితగతిన గుర్తించాలన్నా, నేరాలు పెరగకుండా అరికట్టాలన్నా సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం పోలీస్ శాఖలో సాంకేతికత ఆధారంగా ఎన్నో కేసులు పరిష్కారించిన దాఖలాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, జలజీవన్ మిషన్ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, కొడవలూరు ఎస్సై సుబ్బారావు, ఎంపీటీసీలు , సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఉన్నారు.

## నిరంజన్‌బాబురెడ్డి స్ఫూర్తి ఇతరులకు ఆదర్శనీయం



కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : సమాజంలో ఒక పౌరునిగా ప్రత్యేక బాధ్యతలు తీసుకోవడమే కాకుండా సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష రూపాయలు అందజేసిన నిరంజన్‌బాబురెడ్డి స్ఫూర్తి ఇతరులకు ఆదర్శనీయమని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన పౌరుల బాధ్యతలు, సీసీ కెమెరాల ఏర్పాటుకుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఎస్ క్యాటరింగ్ అధినేత మరో లక్ష రూపాయలు కూడా ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం పట్ల ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రస్తుతం సమాజంలో సాంకేతికత పెరిగిపోయిన దృష్ట్యా నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఆవశ్యకత ఎంతగానో ఉందన్నారు. కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ప్రత్యేకంగా నిరంజన్‌బాబురెడ్డిని, చంద్రశేఖర్‌లను అభినందిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడినా వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారమివ్వాలన్నారు. ప్రస్తుతం సమాజంలో రౌడాలుగా ముద్రపడిన వారు తమ తీరును మార్చుకుని సమాజంలో కలిసిపోయేలా రావాలని పిలుపునిచ్చారు.ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, జలజీవన్ మిషన్ ఛైర్మన్ బాస్కర్‌రెడ్డి, నేతలు ప్రసాద్, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలి

**కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** : కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ అన్నారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఏఈలతో ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం కింద సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో 141 పనులు మంజూరు కాగా 26 పనులు పూర్తి అయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జరుగుతున్న పనులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఏఈలకు సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం వేసవి సీజన్‌లో సబ్‌డివిజన్ పరిధిలోని ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య తలెత్తకుండా సంబంధిత ఏఈలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఏఈలు జగదీష్, వినయ్, రమేష్, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## కావలి టు టౌన్ పోలీసులకు వైద్య పరీక్షలు

**కావలి రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** కావలి టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం కావలి ఏరియా వైద్యశాలలో టు టౌన్ పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆరోగ్య దృష్ట్యా వారి మానసిక వత్తిడిని తగ్గించాలని జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాలతో కావలి టు టౌన్ పోలీసులకు వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని తెలిపారు. పోలీసులు విధి నిర్వహణ చేసేటప్పుడు ఎంతో వత్తిడికి గురవుతుంటారని తెలిపారు. పోలీసులు వత్తిడికి గురికాకుండా విధులు నిర్వర్తించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

## కరెన్సీ నోట్లతో అలంకరించిన గణేశుని మండపం



**ఉలవపాడు, సెప్టెంబరు 10, ప్రభా తవార్త** వినాయకచవితి సంద ర్భంగా మండల పరిధిలోని కరేడు రామస్వామి మేడ వద్ద ఏర్పాటు చేసిన గణేశుని మండపాన్ని దాతలు కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఈ సుందర దృశ్యాన్ని తిలకించుటకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో స్వామివారిని దరి ్శంచుకొంటున్నారు. ఈ సందర్భంగా దాతలు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కారు ఢీకొన్న అంగన్‌వాడీ ఆయా మృతి

బుచ్చి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలో రేబాల గ్రామం వద్ద ముందాయి రహదారిలో రోడ్డు దాటుతుండగా వేముల సుభద్రమ్మ (53) అనే అంగన్‌వాడీ ఆయా ను కారు ఢీకున్నట్లు ఎస్ఐ వీరప్రతాప్ తెలిపారు.గాయాలతో ఆమెను నెల్లూరుకి చికిత్స నిమత్తం తరలించగా మృతి చెందినట్లు ఆయన వివవరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టరం నిర్వహించినట్లు చెప్పారు.

## అగ్రనామిలో బంగారుపతకాలు పూజిత కైవశం




**వింజమూరు, సెప్టంబర్10, ప్రభాతవార్తః** వింజమూరు పంచాయతీ పరిధిలోని శీతారామతోట బొమ్మిరెడ్డి సుధాకర్‌రెడ్డి,శారదాల కుమార్తె బొమ్మిరెడ్డి పూజిత బెంగుళూరు గాందీ కృషి విజ్ఞానకేంద్రం యూనివ ర్సిటీనందు అగ్రనామి పి.హెచ్.డి మూనివర్సిటి స్తాయిలో మొదటి స్తానంలో నిలిచి 56వ స్నాత్నకోత్స వంలో కర్నాటక గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాట్ కర్ణాటక వ్యవసాయశాఖ మంత్రి వి.సి పాటిల్ చేతులమీదుగా మూడు బంగారుపతకాలను పూజిత కైవశం చేసుకొని ఇటు రాష్ట్రానకి అటు కన్న తల్లిదండ్రుల పేరును ఉన్నతశిఖరాలలో నిలిపింది.పూజిత ప్రాదమిక విద్యాభ్యాసం స్తానిక రవి ఉన్నతపాఠశాలలో అభ్యసించి ఇంటర్‌మీడియట్ విద్యను నెల్లూరులోని శ్రీచైతన్య కళాశాలలో ముగించి తిరపతిలోని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరి ఎం.ఎస్.సిలో పూర్తిచేసి అనంతరం అగ్రికల్చర్ ఎం.ఎస్.సి విద్యకోసం బెంగుళూరులోని గాందికృషి విజ్ఞానకేంద్రం యూనివర్సిటీలో 96.4శాతంతో యూనివర్సిటీ స్తాయిలో నాలుగు కళాశాలల స్తాయిలో మొదటి స్తానము సాధించి మూడు బంగారు పతకాలు సొంతం చేసు కుంది. ఐ.సి.ఎ.ఆర్‌లో ఇండియా మొత్తంలో 21వ ర్యాంకు,ఎం.ఎస్.సి నందు కర్నాటక స్తాయిలో పి.హె చ్.డినందు స్టేట్ మొదటి ర్యాంకును కైవసం చేసుకుంది.పూజిత మొదటిగా యు.ఎ.ఎస్ గోల్డ్ మెడల్,డాక్టర్ ప్రేమ్‌నాద్ అగ్రికల్చర్ సైన్సు పౌండేషన్ గోల్డ్ మెడల్ డాక్టర్ హెచ్.ఆర్ ఆరకేరి గోల్డ్ మెడల్‌ను పూజిత పొందారు.దాంతో వింజమూరులో బొమ్మిరెడ్డి కుటుంబసభ్యులు ,బందువులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు సంబరాలు చేసుకుంటున్నారు.ఒక సామాన్య రైతు కటుంబంలో జన్మించిన సుదాకర్ శారద దంపతులు తన ఇద్దరి పిల్లలను ఎంతో గొప్పగా చదివించి వారి భవిషత్‌కు బంగారు బాటలు వేశారు.కుమారుడు ఇటీవలే రూరల్ వాటర్ స్కీమ్‌నందు అసిస్టెంటు ఇంజనీరుగా విధుల్లో చేరడం కుమార్తె పూజిత తిరుపతిలోని అగ్రిక ల్చరల్ యూనివర్సిటీనందు అసోషియేట్ ప్రొఫెషర్‌గా విధులు నిర్వర్తిస్తూ పుట్టిన వూరు కీర్తి ప్రతిష్టలు నలు దిశలా కీర్తింపబడుతున్న బొమ్మిరెడ్డి కుటుంబసభ్యులను మండల ప్రజలు అబినందనలతో ముంచెత్తుతున్నారు.

## సమిష్టి కృషితో ఆత్మహత్యల్ని నివారిద్దాం




**నెల్లూరుటౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** ఆత్మహత్యల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు,నష్టాలు గురించి ప్రజాబాహుళ్యానికి తెలియాల్సి న అవసరం ఉందని కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వేమారెడ్డి పేర్కొన్నారు.పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో శనివారం ఉదయం నెల్లూరు ఆదిత్యనగర్ నందు ప్రపంచ ఆత్మహత్యల నివారాణా దినోత్సవం సంధర్బంగా అవగాహన సదస్సు జరిగింది.ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్య భావన కలవారు ఎవరితో ఆబాధపంచుకోవాలో తెలియక సతమతవుతూ ఉంటారని తెలియజేశారు.గాతామయి వృద్దుల ఆశ్రమం అధినేత తమ్మినేని పాండు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకునే ఉద్దేశం ఉన్నవారికి మానసికంగా ఆసరా దొరికితే వారు జీవించే అవకాశం ఉంటుంద న్నారు.ఎవరన్నా చావు గురించి పదేపదే మాట్లాడుతుంటే,ఆత్మహత్యకు ఉపయోగించే ఆయుధాలు,మందులు కోసం వెతుకుతుంటే,మనోవేదనకు గురైతే,నిరాశా నిస్పృహలు వెలిబుచ్చుతుంటే,రోజువారి జీవితం నిస్తేజంగా గడుపుతుంటే,నిద్ర అలవాట్లలో మార్పు కనపడితే మనం అటువంటి వ్యక్తుల గురించి జాగ్రత్త వహించాలని కోరారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు,భరత్‌కుమార్‌రాజు,కేతా సుధాకర్‌రెడ్డి,రాజ్యల క్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయాధికారుల సంఘ ఎన్నిక



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** జిల్లా వ్యవసాయాధికారుల సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధనాస్థానంలో ఏకగ్రీవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధికారుల సంఘం-నెల్లూరుజిల్లా యూనిట్ సభ్యుల సర్వసభ్య సమావేశం మొదట జరగ్గా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘ అధ్యక్షులు కె.బాలభాస్కర్, జనరల్ సెక్రటరీ డి.ప్రవీణ్, కోశాధికారి మురళి, ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ జాయింట్ డైరక్టర్ జి.సుధాకర్‌రాజులు వ్యవసాయాధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా అధ్యక్షులుగా డి.హరికరుణాకరరెడ్డి (ఏఓ-వెంకటాచలం), ఉపాధ్యక్షులుగా ఎస్.ప్రసాదరావు (ఏడిఏ కార్యాలయం-కావలి), ఎస్‌కె.అబ్దుల్‌రహీమ్ (ఎంఏఓ-దగదర్తి), జిల్లా కార్యదర్శిగా ఎస్‌వి.నాగమోహన్ (ఏఓ-నెల్లూరు), జిల్లా సంయుక్త కార్యదర్శులుగా ఏ.వాసు (ఏఓ-పొదలకూరు), పీవీకృష్ణయ్య (ఏఓ-విడవలూరు), కోశాధికారిగా ఎస్‌కె.జహీర్‌అహ్మద్ (ఏఓ-మనుబోలు), మహిళా సంక్షేమ కార్యదర్శిగా జి.లక్ష్మిమాదవి (ఏడిఏ-ఎఫ్‌టీసీ నెల్లూరు),కార్యవర్గ సభ్యులుగా ఎన్.సుబ్బారెడ్డి (ఏఓ-దుత్తలూరు), ఎం.సురేష్‌బాబు (ఏఓ-కలిగిరి), కె.కిషోర్‌బాబు (ఏఓ-ఆత్మకూరు), వి.శశిధర్ (ఏఓ-చేజర్ల), కె.జోత్నారాణి (ఏఓ-ముత్తుకూరు), వి.రవికుమార్ (ఏఓ-కందుకూరు), వై.రాధ (ఏఓ-జేడీ కార్యాలయం), ఈ.శైలజాకుమారి (ఏఓ-ఎఫ్‌టీసీ)లు ఎన్నికయ్యారు. కాగా ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టర్లు శివన్నారాయణ, సత్యవాణి, ఏడిఏలు కన్నయ్య (కావలి), శివనాయక్ (పొదలకూరు), రాజకుమార్ (ఇందుకూరుపేట) సుజాత (కోవూరు), దేవశేనమ్మ (ఆత్మకూరు), శేషగిరి (కందుకూరు) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి




**నెల్లూరుటౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త** నెల్లూరులో సాయుధపోరాట యోధురాలు బహుజన వర్గాల స్ఫూరి_ ప్రధాత మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను నెల్లూరులో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈసంధర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి,తెలుగునాడు రజక ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంజాం రాఘవేంద్ర,తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంటు బీసీసెల్ కార్యదర్శి గంధం అంకయ్య,నెల్లూరుసిటీ తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు జలదంకి రమేష్,ఆల్ ఇండియా ధోబి మహాసంగ్ నెల్లూరుజిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి సుబ్బారావు,రాష్ట్ర కార్యదర్శి కసుమూరు రమేష్,యూత్ నాయకులు ప్రమోద్ మదన్,నెల్లూరునగరం,నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ముఖ్య రజక నాయకులు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.